భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

- సాయిబాబా ఆలయాల్లో భక్తుల సందడి
- స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు
- పలుచోట్ల భక్తులకు అన్నదానాలు

ఉప్పల్ ధర్మపురి కాలనీలో సాయిబాబాకు క్షీరాభిషేకం చేస్తున్న మందమూల పరమేశ్వర్‌రెడ్డి.



వెంకట్‌రెడ్డినగర్ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకల్లో కార్పొరేటర్లు చేతన, శ్రీవాణి

మేడ్చల్, జూలై 21: మేడ్చల్ పట్టణంలోని శ్రీ షిర్డీ సాయి సంస్థాన్ ఆలయంలో చైర్మన్ ధాత్రిక సింహం ఆధ్వర్యంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పూలమాల, రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని, భక్తులు పెద్ద ఎత్తున సాయిబాబా దర్శనానికి బారులు తీరారు. ఉదయం నుంచే దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ వ్రతాలు, హారతి తదితర పూజలు నిర్వహించారు. మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి, పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, క్షమిత, ట్రాఫిక్ సీఐ హనుమాన్‌గౌడ్ బాబాను దర్శించుకున్నారు.అన్న ప్రసాద వితరణలో 15వేల మంది వరకు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు చంద్రమౌలి, మనోజ్, ఆలయ కోశాధికారి రమేశ్, కమిటీ సభ్యుడు బాలు యాదవ్, పుడ్ ఇన్‌చార్జి నారాయణ, విష్ణుచారి, చంద్రశేఖర్ రెడ్డి, రమేశ్, గిరిధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

● నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి శ్రీ సాయి సేవా ఆశ్రమంలో ఘనంగా గురు పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగడ హారతి, పరివార దేవతలకు అభిషేకం, అలంకరణ తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు,ఆలయ పూజారులు పాల్గొన్నారు.

● **మల్లాపూర్:**మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ వెంకటేశ్వర నగర్, ఐడీఏ మౌలాలి షిర్డీ సాయిబాబా ఆలయాల్లో కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువులు కె. కుమార్, కె. జయరామలక్ష్మిని సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కె. నాదంచారి, రాజారావు, వీరభద్రరావు, శ్రీపతి, శ్రీనివాస్‌రావు, రమేష్, రమాదేవి, సురేష్‌గౌడ్, విజయలక్ష్మి, సూర్యప్రకాష్, సత్యనారాయణరాజు, బాబు, నాగయ్య, వెంకటరమణ, బేతి పాండు, చారి పాల్గొన్నారు.

● **రామంతాపూర్:** ఉప్పల్,నాచారం, రామంతాపూర్, హబ్సిగూడ ప్రాంతాల్లో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్ సాయిబాబా ఆలయం,ఉప్పల్ ధర్మపురి కాలనీ,నాచారం తదితర ప్రాంతాల్లో ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అర్చనలు అన్నదానాలు జరిగాయి. కార్పొరేటర్లు బండారి శ్రీవాణి వెంకట్‌రావు, కక్కిరేణి చేతన హరీశ్,ఉప్పల్ ధర్మపురి కాలనీలో మందమూల పరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా ఉప్పల్ సరస్వతీ కాలనీలోని షిర్డీ సాయి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సాయి,హనమంతారావు, శ్రీనివాస్, ఊరెనగేశ్,ఎల్లాచారి,నారాయణదాసు పాల్గొన్నారు. చిలుకానగర్ డివిజన్ ధర్మపురి కాలనీలోని సాయిబాబా ఆలయంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 2000 వేల మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలోఆలయ కమిటీ అధ్యక్షులుమధుకర్‌రెడ్డి, మాణిక్‌ప్రభు,వేణుగోపాల్,రత్నవేలు,ప్రకాశ్,సురేందర్‌గౌడ్, శ్రీనివాస్,నాయకులు జగన్,శ్రీనివాస్,బాలు,శ్యామ్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

● **నేరేడ్‌మెట్:** నేరేడ్‌మెట్, గౌతంనగర్, వినాయకనగర్ డివిజన్‌లలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉద యం అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. దత్తాత్రేయస్వామిని పూలతో అలంకరించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

● **ఘట్‌కేసర్:**పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లో ఆదివారం జరిగిన గురుపౌర్ణమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండండరాంరెడ్డి,టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు, 12వ వార్డు కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు, కార్యక్రమ నిర్వాహకుడు రాధారెడ్డి,టౌన్‌షిప్ వాసులు, ఉపాధ్యాయులు,రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతకు ముందు వేదవ్యాసుని చిత్రపటానికి పూలమా వేసి జ్యోతిని వెలిగించారు. మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి,రిటైర్డ్ ఉపాధ్యాయులను హరిప్రసాద్‌రావు శాలువా కప్పి సన్మానించారు.అవుశాపూర్ గ్రామంలోమాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి గురువులను సన్మానించారు.

పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి

చిలుకానగర్ ధర్మపురి కాలనీలో ఆలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్

సాయిబాబాను దర్శించుకుంటున్న నాగారం చైర్మన్ చంద్రారెడ్డి

ఉప్పల్ సరస్వతీ నగర్ షిర్డీ సాయి బాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న మేకల మధుసూదన్‌రెడ్డి

భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇస్తున్న దత్తాత్రేయ స్వామి

మేడ్చల్‌లో గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, నాయకులు

బోనాల పండుగకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

వెంకటాపురం డివిజన్ యాదమ్మనగర్ బస్తీలో జరిగే బోనాలకు రావాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆహ్వానిస్తున్న నాయకులు

మల్కాజిగిరి, జూలై 21: బోనాల పండుగను అంగరంగవైభవంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వెంకటాపురం డివిజన్ యాదమ్మనగర్ బస్తీలో జరిగే బోనాల పండుగకు రావాలని ఎమ్మెల్యేకు నాయకులు ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని 155దేవాలయాలకు దాదాపు రూ.65లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశామని అన్నారు. కార్యక్రమంలో అనిల్‌కిశోర్, స్వామి, సుధాకర్, వెంకటేష్‌స్వామి, విజయశేకర్, రమేష్, సురేష్, కురుమయ్య, మధు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

రామంతాపూర్,జూలై 21: ఉప్పల్ ఐడీఏ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ రాంరెడ్డినగర్ ఫీడర్ పరిధిలోరోడ్డు వెడల్పు పను లు కారణంగా సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు బాలకృష్ణానగర్, కేసీఆర్‌నగర్, సాయికృష్ణానగర్‌కాలనీ, శ్రీరామాకాలనీ, వెంకటసాయినగ ర్, శ్రీనగర్‌కాలనీ, అన్నపూర్ణాకాలనీ, సాబేరాకాలనీ, కుర్మానగర్, సత్యనగర్, లక్ష్మీశ్రీకాంత్ నగర్,కేటీఆర్‌నగర్,భరత్‌నగర్, రోడ్డుననంబర్10శ్రీనగర్‌కాలనీ, కామాక్షిపురం, వాసవీనగర్, రాంరెడ్డినగర్ రామంతాపూర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాఉండదని ఏఈ బి.కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

నేడు కీసరగుట్టలో మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, జూలై 21: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి గర్భాలయంలో సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ తెలిపారు.

ఇంటింటికి మొక్కలు పంపిణీ

గోధుమకుంటలోఇంటింటికి మొక్కలను పంపిణీ చేస్తున్న జీపీ కార్యదర్శి సురేశ్‌రెడ్డి

కీసర, జూలై 21: ప్రతి ఇంటింటికి ఆరు మొక్కలను పంపిణీ చేస్తున్నామని గోధుమకుంట పంచాయతీ కార్యదర్శి సురేశ్‌రెడ్డి అన్నారు. గోధుమకుంటలోని టీపీఎస్ కృష్ణానగర్ కాలనీలో వనమహోత్సవంలో భాగంగా ఇంటింటికి ఆదివారం ఆరు మొక్కలను పంచాయతీ కార్యదర్శి సురేశ్‌రెడ్డి పంపిణీ చేశారు.కార్యక్రమంలో బిల్ కలెక్టర్, మహిళలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 21: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.19.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర శివారులో ఉన్న మున్సిపాలిటీలో పచ్చదనం పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

భూలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

రామంతాపూర్,జూలై 21: ఓల్డ్ భరత్‌నగర్‌లో ఘనంగా భూలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.ఉప్పల్ ముత్యం కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,హోమాలు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఇన్‌చార్జీ మందమూల పరమేశ్వర్‌రెడ్డి ఈ ప్రతిష్ఠలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో కన్నయ్య పంతులు, ముత్యంగారి రవి,శ్రీనివాస్,రాజు,కిషన్, భాస్కర్,జగన్,వెంకటేశ్, నాగేశ్,మహేశ్,రాము,లక్ష్మణ్, రాకేశ్,నర్సింగ్, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆటో కార్మికులను పట్టించుకోని ప్రభుత్వం

ఘట్‌కేసర్,జూలై21: ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని జిల్లా ఆటో యూనియన్ ఇన్‌చార్జి కె.కృష్ణమూర్తి అన్నారు.ఆదివారం ఘట్‌కేసర్ బస్టాండ్ వద్ద ఆటో కార్మికులు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం ఆటోకార్మికులకు ఇచ్చిన హామీ రూ. 12500 భృతిని అమలు చేయాలని,ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ నాయకులు జయచంద్ర,వి.శ్రీనివాసులు,ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల నూతన కమిటీ ఎన్నిక

ఘట్‌కేసర్ ఆటో డ్రైవర్ల నూతన కమిటీని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.అధ్యక్షుడిగా ఎండీ యాకూబ్‌పాషా,ప్రధాన కార్యదర్శి శంకర్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి జంగయ్య,సహాయ కార్యదర్శి మంకయ్య,కోశాధిరారి కె.బాలు,ఆర్గనైజర్ కె.నరేష్, సలహాదారులు బి.నవీన్‌కుమార్‌నుఎన్నుకున్నారు.

కీసరగుట్ట ఆలయానికి హుండీలు బహూకరణ

కీసర, జూలై 21: కీసరగుట్ట ఆలయానికి ధాతల సహకారం మరువలేనిదని కీసరగుట్ట ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ అన్నారు. బాటసింగారం గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్‌గుప్త కీసరగుట్ట ఆలయానికి మూడు హుండీలను బహూకరించారు. వాటిని ఆదివారం ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి, ఆలయ వేదపండితులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటితో చేనేత హస్తకళా మేళా ముగింపు

ఉస్మానియాయూనివర్సిటీ, జూలై21: హబ్సిగూడలోని ఐఐసీటీ స్టాఫ్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కళా సిల్క్ హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్, సేల్స్ ప్రదర్శన సోమవారంతో ముగియనుంది. ఈ మేళాకు స్పందన లభిస్తున్న నేపథ్యంలో ప్రదర్శనను ఈ నెల 22 వరకు పొడగించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వికాస్ జైన్ మాట్లాడుతూ వివిధ రకాల వస్తువులు, సరికొత్త డిజైన్‌లతో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని భారీగా కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. 50 స్టాల్స్ ఏర్పాటు చేసిన ఈ వస్త్ర ప్రదర్శనలో చీరాల, కుప్పడం, పట్టు చీరలు, మంగళగిరి పట్టు శారీస్, బ్లాక్ ప్రింట్ సిల్క్ శారీస్, ఫ్యాబ్రిక్స్, ఖాదీ దుస్తులు, పోచంపల్లి శారీస్, సల్వార్ సూట్స్‌తో పాటు కశ్మీర్ శాల్స్, కళాఖండాలు, హ్యాండీక్రాఫ్ట్స్ జ్యువెల్లరీ, పెయింటింగ్స్, జూట్ బ్యాగ్స్, క్రాకరీతో పాటు విభిన్నమైన వస్తువులు ప్రదర్శనలో కొలువుదీరాయని వివరించారు.

మేడ్చల్ పట్టణంలో అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు

మేడ్చల్ పట్టణంలో ఏడుగుళ్ల అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, తదితరులు

మేడ్చల్ కలెక్టరేట్ : రాంపల్లిలో బోనాలు ఎత్తుకెళ్తున్న మహిళలు

శామీర్‌పేట: అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న కుటుంబం

ఘనంగా బోనాలు

మేడ్చల్, జులై 21:బోనాల పండుగ ఆదివారం మేడ్చల్ పట్టణంలో ఘనంగా జరిగింది. బోనాలను మహిళలు ఊరేగింపుగా తీసుకువచ్చి, అమ్మవారికి సమర్పించారు. ప్రజలు ఉదయం నుంచే కుటుంబ సమేతంగా గ్రామదేవతల ఆలయాలను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల పండుగను పురస్కరించుకొని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఏడుగళ్లకు వచ్చి, అమ్మవారిని దర్శించుకున్నారు. పలహారం బండి ఊరేగింపులోపాల్గొని సందడి చేశారు. శామీర్‌పేట, నాగారంలో బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఎడతెరిగి లేకుండా వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా అమ్మవారికి బోనాలను సమర్పించారు.

● **కాప్రా:**కాప్రాడివిజన్ గాంధీనగర్ బస్తీలో ఆదివారం ఆషాఢబోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బస్తీలోని శ్రీ మైసమ్మ, పోచమ్మ, విజయదుర్గమ్మ అమ్మవార్ల ఆలయం వద్దకు భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచే భక్తులు ఘటం తీసుకొచ్చి, బోనాలను సమర్పించారు. ప్రత్యేక పూజలు, నైవేద్యాల సమర్పణతో ఆలయం ప్రాంగణంలో సందడి నెలకొంది. అమ్మవార్ల దర్శనం కోసం వచ్చే నాయకులను,దాతలను బస్తీవాసులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బస్తీ నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్ పట్టణంలో ఏడుగుళ్ల అమ్మవారి ఫలహారబండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

గాంధీనగర్ బస్తీవాసులు అమ్మవార్లకు బోనం, ఘటం సమర్పిస్తున్న స్థానిక నాయకులు

మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఏదీ..?

- మురుగునీటి కుంటగా రవీంద్రనగర్‌కాలనీ
- రోగాల బారిన పడుతున్న కాలనీవాసులు
- ప్రజావాణిలో ఫిర్యాదుచేసినా ఫలితం శూన్యం
- సమస్యను పరిష్కరించాలని వేడుకోలు

రవీంద్రనగర్‌కాలనీలోని వరదనీటి కాలువులో కలిపిన మురుగునీటి పైపు

రవీంద్రనగర్ కాలనీలో పారుతున్న మురుగునీరు

ఉప్పల్, జూలై 21: మురుగునీటితో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. కాలనీలో మురుగునీటి మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. గతకొంతకాలంగా మురుగునీరు కాలనీలో పారుతున్న అధికారులు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టడంలేదు. దీనితో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ సర్కిల్ హబ్సిగూడ రవీంద్రనగర్ కాలనీలో మురుగునీరు నిత్యం పొంగిపొర్లుతుంది. దీనికి తోడు రోడ్డుపై నిలిచిపోవడంలో కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మురుగునీరు పొంగిపొర్లి, సమీపంలోని చెరువులోకి చేరడంతో దోమలువ్యాప్తితో వ్యాధులకు గురవుతున్నారు. చెరువు మొత్తం మురుగునీటితో నిండిపోవడంతో సమీపంలోని రవీంద్రనగర్, లక్ష్మీనగర్, సాయిచిత్రనగర్ కాలనీల్లో దుర్వాసనతో కాలనీవాసులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

వరదనీటిలోకి మురుగునీటి పైపులు.. సమస్య మరింత జటిలం

ఉప్పల్ సర్కిల్ పరిధిలోనే అతిపెద్దకాలనీగా ఉన్న రవీంద్రనగర్‌కాలనీలో మురుగునీటి సమస్యలపై అధికారులు శాశ్వాత పరిష్కార చర్యలు చేపట్టలేదు. అయితే మురుగునీరు మొత్తం పొంగిపొర్లి, రామంతాపూర్ పెద్దచెరువులోకి చేరుతుంది. అధికారులకు తెలిసిన వీటిపై చర్యలు తీసుకోవడంలేదు. వీటితో పాటుగా హబ్సిగూడ కాకతీయనగర్, రోడ్డునం 1 నుంచి 4 వరకు మురుగునీరును పైపుల ద్వారా తీసుకువచ్చి, రవీంద్రనగర్‌లోని వరదనీటి కాలువలోకి కలిపారు. దీనితో మురుగునీరు మొత్తంగా కాలనీలో చేరుతుంది. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు సమస్యను మరింత జటిలం చేయడంతో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఏనుగు నర్సింహారెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు.

మురుగునీటిని వరదనీటి కాలువలో కలిపారు

ఓయూ కాకతీయనగర్ కాలనీల నుంచి మురుగునీటి పైపును రవీంద్రనగర్ కాలనీలోని వరదనీటి కాలువలో కలిపారు. దీంతో కాలనీలో దుర్వాసన వస్తుంది. వరదనీటి కాలువ నుంచి సమీపంలోని చెరువులోకి చేరి, మురుగునీటి చెరువుగా మారిపోయింది. కాలనీలో డ్రైనేజీలు నిత్యం పొంగిపొర్లుతున్నాయి. జలమండలి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో సమస్యను పరిష్కరించాలి. కాలనీలో ఇప్పటికే చాలమందికి విషజ్వరాలు, వ్యాధులు వస్తున్నాయి. అధికారులు చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం. ప్రజావాణిలోను ఫిర్యాదు చేశాం.

-ఏనుగు నర్సింహారెడ్డి, రవీంద్రనగర్‌కాలనీ అధ్యక్షుడు